లింగాలలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న యువతులు,చిన్నారులు

వెల్దండలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న ఆడపడుచులు

నాగర్‌కర్నూల్‌టౌన్ : నాగర్‌కర్నూల్‌టౌన్‌లో దేశిటిక్యాలలో ఎద్దులబండ్లతో ఆలయం చుట్టూ తిరుగుతున్న రైతులు

ఘనంగా
సంక్రాంతి సంబురాలు

- అట్టహాసంగా కొనసాగిన బండలాగుడు పోటీలు
- వాకిళ్లను ముద్దాడిన రంగ వల్లులు
- పతంగులు ఎగురవేసిన చిన్నారులు
- వంగూరు మండలం జాజాలలో క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం తోపాటు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో మంగళ, బుధవారాల్లో సంక్రాంతి పర్వదిన వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు తెల్లవారుజామునే ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టారు. అనంతరం గ్రామ దేవతలకు, ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో సాయం కాలం ఎద్దుల బండ్లను అలంకరించి మామిడాకుల తోరణాలతో ఆలయాల చుట్టూ ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లులతో ప్రదర్శన చేసి మొక్కుబడులను చెల్లించుకున్నారు. చిన్నారులు, యువకులు పతంగులు ఎగురువేస్తు కేరింతలతో సందడి చేశారు. ముగ్గుల పోటీలు, ట్రాక్టర్ రివర్స్, కబడ్డీ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. సంక్రాంతి సంబురాల సందర్భంగా ఎలాంటి గొడవలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తూ చర్యలు చేపట్టారు.

- నెట్‌వర్క్ నాగర్‌కర్నూల్, జనవరి 15

కల్వకుర్తి : తాండ్రగ్రామంలో బండిషిడే రథాన్ని లాగుతున్న గ్రామస్తులు

వంగూరు : జాజాలలో క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న.

చారకొండ : మర్రిపల్లిలో ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న యువతి

బిజినేపల్లి : ఎద్దులబండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్‌టౌన్ : ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు

పెద్దకొత్తపల్లి : నక్కలపల్లిలో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులు

కోడేరులో ముగ్గులు వేస్తున్న యువతులు

అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభం

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 15 : మండలంలోని తూడుకుర్తి రైతు సంబురాల్లో భాగంగా అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని గ్రామంలోని శివ రామాలయ దేవస్థానం కమిటీ నిర్వహించు అంతర్రాష్ట్ర సీనియర్ విభాగం వృషభరాజులచే బండలాగుడు పోటీలను తాము ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనుటకు గ్రామీణ రైతుల నుంచి విశేష స్పందన లభించడం, ఆసక్తి కనబర్చడం అభినందనీయమన్నారు. మైదానంలో ఎద్దుల జతలు చూపిన విన్యాసాలు కనువిందు చేస్తూ గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నాయన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యతనిస్తూ రైతులకు నరూతన ఉత్సాహాన్ని కలిగించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీల్లో మొదటి బహుమతి జిల్లాలోని తాడూరు మండలం యాదిరెడ్డిపల్లికి చెందిన అఖిలేశ్‌రెడ్డి వృషభ రాజులు రూ.70వేలు గెలుపొందాడు. అనంతపురం షేక్ మహిమూద్ రెండో బహుమతిగా రూ.60 వేలు సాధించగా, మూడో బహుమతి తాండ్యాల నాగయ్యకు చెందిన వృషభ రాజులు రూ.50వేలు గెలుపొందగా వారికి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి విజేతలకు నగదు పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణాభావు, ఎంపీటీసీ రాజుయాదవ్, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కూచకుళ్ల విజేందర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ బండి శాంత, నరసింహ, కోటయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

కల్వకుర్తి, జనవరి 15 : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలను ఉప్పల సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, కల్వకుర్తి దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, ఉప్పల సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

కల్వకుర్తి : విజేతగా నిలిచిన ఫ్రెండ్స్ క్రికెట్ జట్టు

లింగాల, జనవరి 15 : సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని కోమటికుంట గ్రామంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి బండలాగుడు పోటీలు అట్టహాసంగా ముగిసింది. జిల్లా స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించగా ఎనిమిది ఎద్దుల జతలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో లింగాలకు చెందిన బైకన్ సైదుల్ ఎద్దులు 2759 ఫీట్లు లాగి మొదటి బహుమతి రూ.20,116 సొంతం చేసుకోగా ఘంట్రావుపల్లికి చెందిన కురు మూర్తి ఎద్దులు 2600ఫీట్లు లాగి ద్వితీయ బహుమతి రూ.12,116 గెలుపొందగా, దాసుపల్లి చెందిన రాజు ఎద్దులు 2529 ఫీట్లు లాగి తృతీయ బహుమతి రూ.8116 కైవశం చేసుకున్నాయి.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జనవరి 15 : సంక్రాంతిని పురస్కరించుకొని కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన తాండ్ర ప్రీమియర్ లీగ్-3 టోర్నమెంట్ బుధవారం ముగిసింది. విజేతగా తాండ్రకు చెందిన ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ జట్టు నిలిచింది. విజేతకు రూ.20వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి విశ్వతేజారెడ్డి, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జనవరి 15 : మండలంలోని సూరాపూర్‌లో సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా రెండు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 7 జట్లు పాల్గొనగా ఫైనల్‌లో సూరాపూర్ సేవాలాల్ బంజార జట్టు, ఆంజనేయం జట్టు తలపడ్డాయి. మంచి ప్రతిభ కనబర్చి సూరాపూర్ సేవా లాల్ బంజార జట్టు మొదటి బహుమతి రూ.10వేలు, సీల్డ్‌ను కైవశం చేసుకోగా ద్వితీయ బహుమతి ఆంజనేయం జట్టు రూ.5వేలు, సీల్డ్‌ను సొంతం చేసుకున్నాయి. మొదటి బహుమతి రూ.10వేలు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రావు, ద్వితీయ బహుమతి రూ.5వేలు అందుకున్నది. కార్యక్రమంలో తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, డాక్టర్ రవినాయక్, శ్రీనునాయక్, నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 15 : మండలంలోని గుడ్లనర్వలో మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిసాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి మాజీ సర్పంచ్ మల్లి కార్జున్, గ్రామస్తుడు కాశన్న బహుమతులు అందజేశారు. అదేవిధంగా మండలంలోని పాలెం, లట్టుపల్లి తదితర గ్రామాల్లో కూడా క్రికెట్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోవిందర్‌నాయక్, చందులాల్, గోపాల్, పాండు, లక్ష్మయ్య, లక్ష్మికాంత్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

రామాపురంలో..

కొల్లాపూర్ రూరల్, జనవరి 15 : మండలంలోని రామాపురంలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని యువతరం నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సామాజిక నాయకుడు చంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.3 వేలు, రెండో బహుమతి రూ.1500లు నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహ, సైదమ్మ, బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, దాసరి సాయిప్రకాశ్, గోపాలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాల : బండలాగుతున్న ఎద్దుల జత

లింగాల : మొదటి బహుమతిని సాధించిన సేవాలాల్ బంజార జట్టు

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

దేశిటిక్యాలలో క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 15 : భారత స్వతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని యువత కొనసాగించాలని ప్రజా వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పిలుపునిచ్చారు. దేశిటిక్యాల గ్రామంలో ఈనెల 12, 13, 14వ తేదీల్లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం యువత భారత స్వతంత్ర్య ఉద్యమ నాయకులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, సుభాష్ చంద్ర బోస్, చంద్ర శేఖర్‌ఆజాద్ లాంటి మహానీయులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ అంటేనే పల్లెల్లో క్రీడలు, ముగ్గులు రంగవల్లులతో రైతులు ఆనందంగా జరుపుకొనే పండుగ. అలాంటి క్రీడలను డీవైఎఫ్ఐ యువజన సంఘం నిర్వహించి గ్రామీణ క్రీడా కళల నైపుణ్యాన్ని వెలికితీయడం శుభపరిణామమన్నారు. ప్రభుత్వాలు గ్రామీణ క్రీడా కళలను ప్రోత్సహిస్తే మట్టిలో మాణిక్యాలు లాంటి క్రీడా కళలు పుట్టుకొస్తారని పోటీల్లో యువత గెలుపొటమును క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా బీబీఆర్ ఫౌండేషన్ టీం, రెండో విజేతగా లింగాల టీం, మూడో విజేతగా చంద్రకల్ టీంలు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ అమృతమ్మ, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, అచ్చుతారెడ్డి, గ్రామ పెద్దలు అమరేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఆయా సంఘాల నాయకులు శ్రీనివాస్, పరశురాములు, అశోక్, మధు, ఆంజనేయులు, చందు, రాజు, కల్యాణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్మీడే వేడుకలు

విరాళం అందజేస్తున్న దాతలు

వెల్దండ జనవరి 15 : మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్మీడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని సైనికులను, మాజీ సైనికులను, సైనికుల తల్లిదండ్రులను పూలమాలశాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ సైనిక సంక్షేమ భవనానికి రూ.1.20లక్షల విరాళం అందజేయగా, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమాసంజీకుమార్ రూ.50వేలు నగదును సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

బిజినేపల్లి, జనవరి 15 : చెరువులో పడి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గంగారంలో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన మైబు(60) గ్రామ సమీపంలోని రంగయ్యకుంటలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారిపడ్డాడు. గమనించిన స్థానికులు బయటికి తీసేలోపే మైబు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య తోపాటు ఆరుగురు సంతానం ఉన్నట్లు తెలిపారు. విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

మల్లన్నకు గంగాపార్వతీ సమేతంగా బ్రహ్మోత్సవ కల్యాణం



పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీశైలం జనవరి 15 : శ్రీశైల క్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కనుమ పండుగ సందర్భంగా బసవన్నకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవంలో స్వామి, అమ్మవార్లకు నాల్గవ రోజు నందివాహన సేవ, ఐదో రోజు రావణ వాహన సేవలు జరిపించినట్లు ఈవో శ్రీనివాస రావు చెప్పారు. అదేవిధంగా ఆలయ దక్షిణమాడ వీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో స్థానిక మహిళలతోపాటుభక్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. చెంచుల ఆరాధ్య దైవ మైన ఆదిదంపతులకు వైభవంగా బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించారు. బుధవారం ఉదయం కనుమ పండుగ పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని గోకులంలో ఈవో శ్రీనివాస రావుచే అర్చక వేదపండితులు గోవులకు ప్రత్యేక పూజలు చేయించారు. గిరిపుత్రుల ఆరాధ్య దైవమైన ఆదిదంపతులకు గిరిజన సాంప్రదాయం ప్రకారం బ్రహ్మోత్సవ కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. భ్రమరాంబ మల్లి కార్జున స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిత్యకల్యాణ మండపంలో వైభవంగా చేశారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భ్రమరాంబ మల్లి కార్జున స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అక్కమహాదేవి మండపంలో రావణవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస రావు, పీఆర్‌వో శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ హర్యానాయక్, మధుసూదన్‌రెడ్డి, అయ్యన్న, అనీల్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

తాడూరు, జనవరి 15 : మండలంలోని గుంతకోడూరులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం బండ్ల ఊరేగింపు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సమయంలో మనుషులు ఎవరూ ట్రాలీలో లేకపోవడం మూలంగా ఎలాంటి ప్రమాదం జరగలేదు. వెంటనే ఇతరుల సహకారంతో బోల్తా పడిన ట్రాక్టర్‌ను సరి చేయడం జరిగింది.

దోమలపెంటలో తాగునీటికి కిటకట

దోమల పెంట, జనవరి 15 : అమ్రాబాద్‌మండలం దోమల పెంటలో పది రోజులుగా తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీళ్లు కొనుగోలు చేసి కాలం గడుపుతున్నారు. ప్రక్కనే కృష్ణానది పారుతున్న గుక్కెడు తాగునీళ్ల కోసం గోసపడే పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించేవారు లేక గ్రామస్తులు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాక తిప్పలు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు లేక పంచాయతీ అధికారులు లేక తాగునీటి సమస్య రోజు రోజుకూ జఠిలంగా మారుతుంది. సంబంధిత అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.